# జూలై 02 శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో పుష్పయాగం



**తిరుపతి పెన్ పవర్ జూన్ 30 :** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలో జూలై 02న పుష్పయాగం వైభవంగా జరుగనుంది. ఇందుకోసం జూలై 01వ తేదీ సాయంత్రం 5.30 – 8.30 గం.ల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు. జూలై 02వ ఉదయం 09.30 – 11.30 గం.ల వరకు శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం ఘనంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం 01 – 04 గం.ల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు. పుష్పయాగంలో వివిధ రకాల పుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారికి విశేషంగా అభిషేకం చేస్తారు. జూన్ 02 నుంచి 10 వరకు శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. ఈ ఉత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలిసీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సాయంత్రం 6.00 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ.516/– చెల్లించి ఈ యాగంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక రవికె, ఉత్తరీయం బహుమానంగా అందజేస్తారు. వార్షిక పుష్పయాగం సందర్భంగా జూలై 01, 02 తేదీల్లో ఊంజల్ సేవను రద్దు చేశారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం అందించండి

## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



**కడప పెన్ పవర్, జూన్ 30 :** పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన పిర్యాదులు :** ఎర్రగుంట్ల మండలానికి చెందిన ధనలక్ష్మి అనే మహిళ పీజీ వరకు చదువుకున్నానని ఎర్రగుంట్లలో బాలాజీ ఆశ్రమంలో టేక్ కేర్ ఉద్యోగం ఇప్పించి ఉపాధి కల్పించాలని అర్జీని సమర్పించారు. సిద్ధవటం మండలం ఎసవపేట గ్రామానికి చెందిన శాంతమ్మ అనే మహిళ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని ఇటీవల భర్త చనిపోయారని వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. కమలాపురం మండలం పెద్దచెప్పలి గ్రామానికి చెందిన వెంకట సుబ్బమ్మ అనే మహిళా మా గ్రామంలో మూడు సెట్ల స్థలం ఉందని మా స్థలం పక్కన ఉన్న రాస్తాతో కలిపి మా స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించారని భూ సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ, ఇన్చార్జ్ డిఆర్ఓ వెంకటపతి, డ్వామా పిడి ఆది శేషారెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పాల్గొన్న ప్రదేశాలలో పటిష్టమైన భద్రత చర్యలు

## – జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



కుప్పం, పెన్ పవర్ జూన్30 : ముఖ్యమంత్రి పాల్గొన్న ప్రదేశాలలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కుప్పం నియోజకవర్గ పరిధిలోని, శాంతిపురం మండలంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై నెల 1 తేదీ, 2వ తేదీ పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎఎస్ఎల్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, రూట్ మ్యాప్, సంబంధిత అంశాలపై అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెనింగ్ (ఏఎస్ఎల్)లో భాగంగా శాంతిపురం మండలంలో తుమ్మిశి పంచాయతీ దుంకుమానిపల్లె వద్ద హెలిప్యాడ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకుసూచనలుచేశారు. కడపల్లెలోని ముఖ్యమంత్రి నివాసం గట్టి భద్రత చర్యలు చేపట్టాలి. జూలై 2వ తేదీన శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లె గ్రామం 28 ఇళ్లను ఇంటింటి పర్యటన లో ముఖ్యమంత్రి పాల్గొంటారు ఆర్ అండ్ బి, డిపిఓ ఆధ్వర్యంలో ప్రతిష్టమైన బారికేడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. శాంతిపురం మండలం తుమ్మిసిలోని ఏపి మోడెల్ స్కూల్ చేరుకుని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలలో పాల్గొని బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. రేపటి మధ్యాహ్నం లోపల బహిరంగ సభ సుంద్రీకరణ పనులు పూర్తిచేయాలని, మంచి గాలి వెలుతురు ఉండేవిధంగా ఆహ్లాదంగా ఉండాలని తెలిపారు. కుప్పం ఏరియా ఆసుపత్రి చేరుకుని టాటా సంస్థ ద్వారా డిజిటల్ నెర్వ్ సెంటర్ నుముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అక్కడ పటిష్టమైన భద్రత, వైద్య సేవలు ఉండాలని పేర్కొన్నారు. సీఎం ఓ కార్యాలయం నుండి అధికారులు ప్రతినిధులు, డీఎస్పీలు, జాయింట్ కలెక్టర్ జి .విద్యాధరి, డిపిఓ ప్రభాకర్, ఆర్డీవో శ్రీనివాసులు రాజు, అడిషనల్ ఎస్పీ నంద కిషోర్, డీఎస్పీ రాజ్నాథ్, సాయినాథ్, ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, శాంతిపురం ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా డెంగీ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 30 :** ప్రజలు డెంగి బారిన పడకుండా చూడవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవన్ నందు జిల్లా రెవెన్యూ అధికారి మాలోల,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ తో కలసి జాతీయ డెంగీ మాసోత్సవాలు బ్యానర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 31వ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం ఆధ్వర్యంలో జాతీయ డెంగీ మాసోత్సవాలలో బాగంగా జిల్లా వ్యాప్తంగా డెంగీ నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది, ఆశా కార్య కర్తలు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి డెంగీ వ్యాధి ఏ విధంగా సోకు తుంది, దాని లక్షణాలు ఎలా ఉంటాయి, దోమలు పెరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, దోమలు పుట్టకుండా నివారణ, ఇంటి పరిసరాల ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వ్యాప్తంగా చెంద కుండ నిర్మూలనకు ఎలాంటి చర్యలు చేపట్టాలని, ఇంటి చుట్టుపక్కల నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడేని పాటిం చాలని వంటి అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. పిల్లలు, పెద్దలు జ్వరాల బారిన పడకుండా దోమతెరలు వినియోగించు కోవాలని, నిత్యం జ్వరం వస్తుంటే రక్త పరీక్షలు చేయించుకోవాలని డెంగీ నిర్ధారణ అయితే వెంటనే డాక్టర్లును సంప్రదించాలన్న అవగాహన కల్పించని వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తరువాయి 4లో..

### కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు

# సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల విజిట్



**కడప పెన్ పవర్ జూన్ 30 :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప. డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ కమలాపురం, జమ్మల మడుగు మరియు ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను విజిట్ చేయడం జరిగింది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగింది. ఏవైనా సమస్యలుంటే కమలాపురం మండల న్యాయ సమితిని, జమ్మలమడుగు మండల న్యాయ సేవా సమితిని, ప్రొద్దుటూరు మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూర సబ్ జైలుల సూపర్డెంట్‌లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 296 అర్జీలు

## – పిజిఆర్ఎస్‌లో వచ్చిన ఆర్జీలకు మొదటి ప్రాధాన్యతతో పరిష్కారం చూపాలి

## – జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో తరువాయి 4లో..

# డెంగ్యూ వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు

## – జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య




**కర్నూలు, పెన్ పవర్ జూన్ 30 :** డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నీటి నిల్వ ఎక్కడంటే అక్కడ ఉండడంతో వివిధ రకాల దోమలు పెరుగుతాయని, వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవడంతో దోమలు గుడ్లు పెట్టకుండా ఉంటాయన్నారు.. పారిశుధ్యం, ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ పనులు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, రాతిరుబ్బరోళ్ళు, పనికి రాని ఎయిర్ కూలర్స్ ఉంచుకోవడం వల్ల నీరు చేరి దోమలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. రోడ్లు మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో శివారెడ్డి ఆకస్మిక మృతి..


## శివారెడ్డి లేని లోటు... మానసిక రోగులకు తీరని లోటు












**కడప పెన్ పవర్ జూన్ 30 :** మానసిక బాధితుల పునరావాసం సేవలో శివారెడ్డి కృషి స్వచ్ఛంద సేవా సంస్థ. సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి శివారెడ్డి సేవలు కొనియాడారు. స్వచ్ఛంద సేవలను గుర్తించిన శివారెడ్డి. కడప రిమ్స్ హాస్పిటల్ మానసిక వైద్యశాలలో ఎంతో మందిని ఎన్నో ఏళ్లుగా దారిలో రహదారి మానసిక బాధితులను చేరదీసి మనోబంధు సంస్థ తరపున ప్రతిరోజు విధిగా సేవలు చేయుచున్న శివారెడ్డి గారు, ఈరోజు మరణించడం చాలా బాధాకరమైన విషయం. ధర్మవరంలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పోలా ప్రభాకర్, మెహర్ బాబా సుజాతమ్మ, చౌడేశ్వరి సేవా సమితి శ్రీరాములు పత్రికాముఖంగా నివాళులు అందజేశారని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సామాజిక విభాగం కన్వీనర్ సత్య నిర్ధారణ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# మంచి వ్యక్తిత్వం, మచ్చలేని సేవలు.. మనిషి జీవితాన్ని పరిమళింపజేస్తుంది

## – స్పెషల్ కలెక్టర్ జి.శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ పుల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి ల పదవీ విరమణ

## సన్మాన సభలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి




**కడప, పెన్ పవర్ జూన్ 30 :** మంచి వ్యక్తిత్వం, విధి నిర్వహణలో మచ్చలేని సేవలు ఒక ఉద్యోగి యొక్క జీవితాన్ని ప్రశంసల కుసుమాలతో పరిమళింపజేస్తాయని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ జి.శ్రీనివాసులు, తెలుగుగంగ ప్రాజెక్టు డివిజన్–1 డిప్యూటీ కలెక్టర్ పుల్లయ్య, జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుబారెడ్డి ల పదవీ విరమణ ఆత్మీయ అభినందన సభకు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజల జీవితంలోకి తొంగి చూసినపుడే.. వారి స్థితిగతులు, సాధక బాధలు అర్థం అవుతాయన్నారు. విధి నిర్వహణలో పారదర్శకంగా పని చేసినప్పుడే.. అధికారులకు అన్ని స్థాయిల నుండి గుర్తింపు, ప్రశంసలు అందుతాయన్నారు. 30 ఏళ్ళ పైబడిన తమ రెవెన్యూ సర్వీసులో శ్రీనివాసులు గారు స్పెషల్ కలెక్టర్, డిఆర్వో హెూదాల్లో పని చేశారని, అలాగే పుల్లయ్య గారు డిప్యూటీ కలెక్టర్ గా మరిన్ని హెూ, సుబ్బారెడ్డి గారు సీనియర్ ఆసిస్టెంట్ గా అనేక కీలకమైన బాధ్యతలను నిర్వహించారన్నారు. వీరందరూ ఒకే రోజు పదవీ విరమణ పొందడం రెవెన్యూ సర్వీసులో వారి బాధ్యతాయుతమైన సేవలను గుర్తు చేస్తుందన్నారు. జీవితంలో ప్రతి వ్యక్తికి కుటుంబం అనేది ఒక బాధ్యతాయుతమైన బంధం అని.. పదవీ విరమణ తర్వాత ఎలాంటి ఉద్యోగ ఒత్తిళ్ళు లేని.. ప్రశాంత శేష జీవనాన్ని కుటుంబ సభ్యులతో గడిపేందుకు ప్రధాన్యతనివ్వాలన్నారు. అంతే కాకుండా సమాజంలో పేదరికాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పి–4 విధానంలో భాగస్వామ్యం అవుతూ.. విశ్రాంత జీవితంలో సమాజ సేవ చేస్తూ కూడా తరించవచ్చన్నారు. ఎంతో కాలం పాటు.. ఉద్యోగ జీవితంలో పై అధికారులకు సహకారం అందించిన ఉద్యోగులను జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి ఒక మధుర జ్ఞాపకం అని.. అలాంటి రోజును ఆనందంగా గడిపేలా.. ఉద్యోగులు అందరూ కూడా బాధ్యతాయుతంగా పనిచేసేయాలని, ఉద్యోగ కాలమంతా కర్తవ్య నిబద్ధతతో పని చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, పుల్లయ్య, సుబ్బారెడ్డిలను శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. ఆయా విభాగాల ఉద్యోగులు జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్వో వెంకటపతి, జిఎన్ఎస్ఎస్ నూతన స్పెషల్ కలెక్టర్ నీలమయ్య, సీపీవో హాజరతయ్య, డిప్యూటీ కలెక్టర్ శాంతమ్మ, అన్ని సెక్షన్ల సూపరింటెండెట్లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక పరిపుష్టి అవగాహనపై పోస్టర్లను ఆవిష్కరించిన జేసీ అతిథి సింగ్




**కడప, పెన్ పవర్ జూన్ 30 :** సంతృప్తి కరమైన ఆర్థిక పరిపుష్టిపై 3 నెలల పాటు నిర్వహించే క్యాంపెయిన్‌కు సంబంధించి.. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, బ్యాంకింగ్ రంగం ప్రచురించిన పోస్టర్లను ఎల్డిఎం, బ్యాంకు అధికారులతో కలిసి సోమవారం సభాభవన్‌లో జిల్లా జేసీ అదితిసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రతికుటుంబానికి ఆర్థిక పరిపుష్ఠి చేకూరేలా.. జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సి ఉందన్నారు. ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో జిల్లా యంత్రాంగం, బ్యాంకర్లు ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## ఆటో యాక్సిడెంట్‌లో గాయపడిన వ్యక్తికి పరామర్శ



**రాజంపేట పెన్ పవర్ జూన్ 30 :** చింతకాయపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త రత్తయ్య మరి కొందరు నిన్నటి రోజున ఆటో యాక్సిడెంట్ జరిగి కాలికి ఆపరేషన్ చేసిన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు మరియు నల్ల తిమ్మాయిపల్లి సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి, గుండు మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివారెడ్డి గుండెపోటుతో ఆకస్మిక మరణం

### సేవలకు నిలయం శివారెడ్డి





**కడప పెన్ పవర్ జూన్ 30 :** సీనియర్ ఎన్జీఓ, సిహెచ్ఆర్‌డిఎస్ ఎన్జీఓ అధ్యక్షులు పుత్తా శివారెడ్డి ఈరోజు ఉదయం ఉదయం గుండెపోటు తో అకాల మరణం పొందడం జరిగింది. గత 20 సంవత్సరముల నుండి సేవలకు నిలయం శివారెడ్డి, మన బంధు మానసిక సేవా సంస్థ రాయలసీమ కోఆర్డినేటర్‌గా అహర్నిశలు కృషి చేశారు. సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదవారికి అండగా నిలబడి ఎంతటి సమస్యలనైనా పరిష్కరించే వారు అని తెలిపారు. రాయలసీమలోని అన్ని జిల్లాలలో పర్యటించి మానసిక స్థితిలో ఉన్న వారిని గుర్తించి వారికి మంచి సేవలు అందించి, ఆరోగ్యవంతులుగా చేసిన తర్వాత వారి కుటుంబం జీవితంలోకి పంపేవారు అని మనోబంధు చైర్మన్ రామకృష్ణమ రాజు తెలియజేశారు. అంతేకాకుండా ఆపదలో ఉండే వారికి నేనున్నాను అని భరోసా ఇచ్చి ధైర్యంగా వారిని నిలబెట్టేవారు. ఎంతటి సమస్యనైనా ధైర్యంగా జిల్లా కలెక్టరేట్ అధికారులతో చర్చించి సమస్యలను సమావేశం ఏర్పాటు చేసి అటు ప్రభుత్వానికి ప్రజలకు అండగా ఉండేవారు. శివారెడ్డి లేని లోటు మానసిక స్థితి లేని అభాగ్యులకు తీరని లోటు అని ప్రముఖ హెూమియోపతి వైద్యుడు శ్రీనివాసులు తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా స్నేహితుల బృందం, కడప మానసిక వైద్యశాల డాక్టర్ల బృందం, స్వచ్ఛంద సేవా సంస్థల బృందం, ఆయన ఆత్మకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, శాంతి కలగాలని, కోరుకుంటున్నాము.

## టాటా గ్రూప్ డిజిటల్ సర్వే పరిశీలన





**చిత్తూరు పెన్ పవర్ జూన్ 30 :** చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, కుప్పం నియోజకవర్గం నందు ప్రత్యేకంగా ప్రజల ఆరోగ్య నిమిత్తమై టాటా గ్రూప్ ఏర్పాటు చేసిన డిజిటల్ నర్వ్ సిస్టం యొక్క పనితీరును స్టేట్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శ్రీ వీరపాండ్యన్ గారు ఈరోజు కుప్పం నియోజకవర్గం లోని విజాలాపురం పిహెచ్సి నందు డిజిటల్ నర్వ్ సిస్టం యొక్క పనితీరును విపులంగా పరిశీలించారు. దీని ద్వారా ప్రజలకు ఏ విధంగా వైద్య సౌకర్యాలు క్వాలిటీగా అందుతాయి అనేదానిపై ప్రత్యక్షంగా పరిశీలించారు. కావున ప్రజలందరూ అభ ఐడి క్రియేట్ చేసుకుని ఈ క్వాలిటీ ఆరోగ్య సేవలను ఉచితంగా పొందవలెనని తెలిపారు. దీని ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు బిపి ,షుగర్ ,గుండెజబ్బులు, క్యాన్సర్లు ,థైరాయిడ్ లాంటివి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ దేవి, డీయెస్సీ ఐటీ మేనేజర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మాంజలి, స్థానిక డాక్టర్ పూజిత తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి

### - జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



**కర్నూలు, పెన్ పవర్ జూన్ 30 :** అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు.

సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 8, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, కార్మిక శాఖ, ఐసిడిఎస్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురం, పెన్ 2జూన్ 30 :** వివిధ శాఖల జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించాలని జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లకు తెలియజేయడం జరిగిందని, క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీలను వ్యక్తిగతంగా తనిఖీ చేయని వారికి సోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ప్రతివారం జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు ఒక పిజిఆర్ఎస్ అర్జీని వ్యక్తిగతంగా వెళ్లి ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. ఎస్డీసీలు, ఆర్డీవోలు రోజు ఏం చేస్తున్నారు అనే వివరాలను వాట్సాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆయా శాఖల హెచ్వోడీలు వారి శాఖల పరిధిలో అర్జీలను తనిఖీ చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీతోపాటు ఎంక్వయిరీ రిపోర్ట్, ఎండార్స్మెంట్, గ్రీవెన్స్ వివరాలు అందజేయాలన్నారు. ప్రతి నెల మొదటి వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాగా పని చేసిన అధికారులను అభినందించాలన్నారు. అర్జీదారులకు అందించే ఎండార్స్మెంట్ లో తేదీతో సహా వివరాలు ఉండాలని, అర్జీదారుల వాట్సప్ కు ఎండార్స్మెంట్ వెళ్లాలని, ఈ విషయమై కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి యాదృచ్ఛికంగా ఫోన్ చేసి తనిఖీ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఐడి కార్డులు ధరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురం, పెన్ పవర్ జూన్ 30 :** కారుణ్య నియామకాల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కారుణ్య నియామకాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల భర్తీకి అవసరమైన చెక్ లిస్ట్ తయారు చేయాలన్నారు. ఏదైనా నియామకం చేసినప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, డిప్యూటీ తహసీల్దార్ లు మారుతి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో పరిమితికి మించి స్కూల్ విద్యార్థులు తీసుకెళ్తున్న డ్రైవర్లకు కౌన్సిలింగ్




**తిరుపతి పెన్ పవర్ జూన్ 30 :** జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు విద్యార్థులను తరలిస్తున్న ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. అలిపిరి వద్ద భారతీయ విద్యా భవన్ పాఠశాల నందు స్కూల్ విద్యార్థులు తరలిస్తున్న ఆటోల డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మోటారు వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు , మోహన్ కుమార్ తెలియజేశారు. వాహనాలు అధికమైన వేగంతో వెళ్లరాదని మరియు పరిమితికి మించి విద్యార్థులను తీసుకు వెళ్లే ఆటోలపై తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలియజేశారు. ముత్యాల రెడ్డి కూడలి వద్ద మోటార్ వాహన తనిఖీ అధికారి అతికానాజ్ స్కూల్ విద్యార్థులు తరలించి ఆటోలపై ఐదు కేసులు నమోదు చేయడం జరిగింది. వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం మరియు అధిక పరిమితికి మించిన విద్యార్థులతో వెళ్లే వాహనాలపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు ఆటోలో పంపేటప్పుడు సురక్షిత అంశాలపై శ్రద్ధ వహించాలని అలాగే పాఠశాల యాజమాన్యం కూడా డ్రైవర్లకు తగు జాగ్రత్తలు సూచనలు ఇవ్వాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశించారు.



## రెడ్ క్రాస్ సాంస్కృతిక పోటీలు ప్రారంభం




**కావలి పెన్ పవర్-జూన్ 30 :** ప్రపంచ రక్తదాతల దినోత్సవాల సందర్భంగా కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలలో సాంస్కృతిక పోటీలను సోమవారం ప్రారంభించారు. రెడ్ క్రాస్ భవనంలో ఈ పోటీలను కావలి రెడ్ క్రాస్ పోషకసభ్యులు, 'కళాబంధు ' మన్నేమేల గోవిందరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త డివి ఫణికుమార్, ప్రముఖ గాయకులు సూరిశెట్టి రామచంద్రరావు, టంగుటూరి జయశ్రీ లు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులలో రక్తదానం పై అవగాహన పెంచేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం నుండి శనివారం వరకు పోటీలను నిర్వహించి, ఆదివారం విజేతలకు బహుమతి ప్రధానం చేస్తామని అన్నారు. సోమవారం లలితగీతాల నిర్వహించగా, పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా డెంగీ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు

(3వ పేజీ తరువాయి) జాతీయ డెంగీ మాసోత్సవాలు బ్యానర్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య సూపర్వైజర్లు నూరు భాష, శ్రీధర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 296 అర్జీలు



(3వ పేజీ తరువాయి) జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే మెడికల్ క్యాంపు, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి రెవెన్యూ అధికారి జి నరసింహులు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :** రెవెన్యూ -145, సివిల్ సప్లై - 18, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -6, జాతీయ రహదారులు -3, విద్యుత్ శాఖ-5, పంచాయతీరాజ్- 13, స్కూల్ ఎడ్యుకేషన్- 17, సర్వే శాఖ-7, రూరల్ పావర్టీ- 5, పోలీస్ శాఖ -7, ట్రాన్స్కో-1, టూరిజం-1, పశు సంవర్ధక శాఖ-1, ఏపీఐఐసీ-1, గ్రామ వార్డు సచివాలయ శాఖ-1, ఇరిగేషన్- 2, బీసీ వెల్ఫేర్-1, సోషల్ వెల్ఫేర్- 46, ఫ్యామిలీ వెల్ఫేర్ -1, మత్స్య శాఖ-3, ఆర్టీసీ -2, రూరల్ డెవలప్మెంట్ -5, వైద్య ఆరోగ్యశాఖ - 1, పొల్యూషన్- 2, ఎక్సైజ్ శాఖ-2, మొత్తం 296 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి రెండు రోజుల రిజిస్ట్రేషన్ సక్సెస్




**తిరుపతి, పెన్ పవర్, జూన్ 30 :** తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి రిజిస్ట్రేషన్ ఆదివారం రాత్రి 9 గంటలకు వరకు ఈ ప్రక్రియ దిగ్విజయంగా కొనసాగిందని, తిరుపతి పరిసరాల ప్రాంతాల డాక్టర్లు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం డాక్టర్లు 650 మంది రిజిస్ట్రేషన్, రీ-రిజిస్ట్రేషన్, ఎన్ఓసిలు, నూతన రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వయోవృద్ధుల డాక్టర్లు ఈ ప్రక్రియ చాలా బాగుందని, ఈ ప్రక్రియను మరల ఎస్వి వైద్య కళాశాలలోనే కొనసాగించాలని డాక్టర్ శ్రీహరి రావు ని కోరినారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మరల డిసెంబర్ నెలలో కానీ జనవరిలో గాని రెండవ రౌండ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు, సామాజిక వైద్య విభాగ అధిపతి డాక్టర్ ఎస్. సునీత, ఐ.ఎం.ఏ డాక్టర్లు, డాక్టర్ వాసుదేవ నాయుడు, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ యుగంధర్, డాక్టర్ హరికృష్ణ, విజయవాడ ఏపీఎంసీ సిబ్బంది, ఎస్వి వైద్య కళాశాల పిఆర్వో వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ మహిళలకు శ్రీరామరక్ష

### కడప మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఇదురు భాష





**మైదుకూరు పెన్ పవర్ జూన్ 30 :** మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి గారి అధ్యక్షతన మహిళల భద్రత మరియు హక్కులపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైదుకూరు అర్బన్ సీఐ ఇదురు భాష ముఖ్య అతిథిగా హాజరై శక్తి యాప్ ఉపయోగాలు, మహిళల రక్షణకు ఇది ఎంతగానో దోహదపడుతుందనే విషయాన్ని విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ఎలా పనిచేస్తుందో ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. అలాగే మహిళల హక్కులు, సంబంధిత చట్టాలు, వాటి అమలు ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శుభాన్ సాహెబ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.వి. కృష్ణారెడ్డి, ఆంగ్ల విభాగ అధ్యాపకులు శ్రీ రాధారాం మరియు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతి నగరంలోని వివిధ ట్యాంకుల సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 30 :** తిరుపతి నగరంలోని పలు ట్యాంకులు (కుంటలు) సుందరీకరణ పనులను వేగవంతంగా పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు తిరుపతి నగరంలోని వివిధ ట్యాంకర్ల సుందరీకరణ పనుల పురోగతి పై జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి ,డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి వనరులను అభివృద్ధి చేయడానికి ట్యాంకుల పునరుద్ధరించడం కోసం సుందరీకరణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా దామినేడు, పేరూరు ,ఆవిలాల రామక్క చెరువు, తూకివాక వెంకటాపురం, వెలమండ్యం వినాయక సాగర్, పాన్ చెరువు, గొల్లవాని గుంట, కోరమేనుగుంట చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా స్మార్ట్ సిటీ లో భాగంగా వినాయకా సాగర్, గొల్లవాణి గుంట ఇప్పటికే అభివృద్ధి చేశారని, మిగిలిన వాటి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొరమేను గుంట చెరువుకు సంబంధించిన వాకింగ్ ట్రాకర్స్, ప్లాంటేషన్ సంబంధించిన అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటప్రసాద్ , తుడ ఎస్ ఈ కృష్ణ రెడ్డి, ఈఈ రవీంద్రనాథ్, డిపిఓ సుశీలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

- జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్





**కడప పెన్ పవర్ జూన్ 30 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ గారు ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన వారికి భగవంతుడు ఆరోగ్యం, శాంతి, సంతృప్తి ఇవ్వాలి





**అనంతపురం, పెన్ పవర్ జూన్ 30 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం రాత్రి పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నిరోజులు ప్రభుత్వానికి సేవ చేస్తూ ఈరోజు పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ చేసిన





అందరూ ఆరోగ్యంగా ఉండాలని, అందరికీ ఆ భగవంతుడు ఆరోగ్యం, శాంతి, సంతృప్తి ఇవ్వాలని కోరుకున్నారు. పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం.. శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేత. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన శెట్టూరు తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి, సీఎస్డిటి, ఆర్ఎస్డిటి, విఆర్ఓ, తదితర 39 మంది అధికారులు, ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారందరికీ శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేశారు.





అందించిన మొక్కను జాగ్రత్తగా నాటాలని, ప్రతిరోజు నీరు పోయాలని, దానిని పెరిగి పెద్దయ్యే వరకు సంరక్షించాలని సూచించారు. ఇది నేను పదవీ విరమణ పొందిన రోజున నాటిన మొక్క, దీనిని నేను సంరక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వారితో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డివిఈఓ వెంకటరమణ నాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, వివిధ శాఖల అధికారులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం

### సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష







**తాడేపల్లి పెన్ పవర్ జూన్ 30 :** వైయస్సార్‌సీపీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న పార్టీ మైనారిటీ విభాగం ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ విభాగాల అధ్యక్షులతో పాటు, ఇతర ముఖ్య నాయకులు. వైయస్సార్‌సీపీ మైనారిటీ విభాగం చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చ. ఈ సందర్భంగా పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి,మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష భాష... ఏమన్నారంటే..:

**పార్టీకి నిజమైన బలం కార్యకర్తలే :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడం మన ప్రధాన కర్తవ్యం. మన

కట్టడి చేయాలని చూస్తున్నారు. పోలీసులను అడ్డు పెట్టుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారు.

**అప్రకటిత ఎమర్జెన్సీ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ప్రశ్నించే గొంతులు నొక్కుతోంది. ఎక్కడికక్కడ అణిచివేసే ధోరణితో పని చేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోంది. ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపే తప్పుడు సంప్రదాయానికి ఈ ప్రభుత్వం నాంది పలుకుతోంది. అయితే ఆ కేసులు ఎదుర్కొనే సత్తా మన నాయకుడికి ఉంది. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది. ఒక్క పథకం కూడా అమలు చేయకున్నా, లక్షల కోట్ల అప్పు చేస్తున్నారు.







పార్టీకి నిజమైన బలం కార్యకర్తలే. మన నాయకుడు జగన్ గారి శక్తి కూడా కార్యకర్తలే. పార్టీ తన ప్రస్థానంలో అనేక రికార్డులు సృష్టించింది. జగన్ గారు తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. పాలనలో డెలివరీ మెకానిజం డెవలప్ చేయడంతో పాటు, విద్య, వైద్యం వంటి కోర్ సెక్టార్స్‌ను ప్రతి గడపకు తీసుకెళ్ళారు. రాష్ట్రాన్ని అభ్యుదయ పథంలో నడిపించేందుకు, ఏమేం చేయాలో ఆలోచించి, వాటిని అమలు చేశారు. సంక్షేమానికి నిజమైన అర్థం చెప్పిన పాలన మనది. అదే కూటమి ప్రభుత్వంపై ఏడాది పాలనతోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది.


**అడ్డుకుంటూ.. అరాచకం :** మరోవైపు జగన్‌గారికి ప్రజాదరణ నానాటికి మరింత పెరుగుతోంది. ఆయన ఎక్కడికి వెళ్లినా, స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వస్తున్నారు. అందుకే ఆయన పర్యటనలు అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. ఇటీవల పలు ఆంక్షలతో జగన్‌గారి పల్నాడు జిల్లా పర్యటన అడ్డుకోవాలని చూస్తే, సాధ్యం కాలేదు. ఇప్పుడు నెల్లూరు జిల్లా పర్యటన అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేసులు పెట్టి ఎలాగైనా

**వైయస్సార్‌సీపీ. మైనారిటీ సంక్షేమం :** ఎన్నికలు ఎప్పుడొచ్చినా, మనం ధీటుగా ఎదుర్కోగలం. మనం సంస్థాగతంగా ఇంకా బలపడాలి. పార్టీ నెట్‌వర్క్ అనేది కేంద్ర కార్యాలయం నుంచి గ్రామస్థాయి వరకు వెళ్ళాలి. పార్టీలో అన్ని కమిటీల నియామకం పూర్తయితే 18 లక్షల మంది క్రియాశీలక సభ్యులవుతారు. అప్పుడు చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలు, రాష్ట్రానికి చేస్తున్న నష్టాలను ఇంకా గట్టిగా ప్రచారం చేయగలం. అలాగే మన పార్టీపై అదేపనిగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ధీటుగా ఎదుర్కోగలుగుతాం. వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగింది. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం గతంలో ఏనాడూ లేని విధంగా గత ప్రభుత్వంలో కొనసాగింది. మన పార్టీ ఎప్పుడూ మైనారిటీల పక్షాన నిలబడింది. ఇక ముందు కూడా అలాగే ఉంటుంది. అందుకే ఎన్నికలు ఎప్పుడొచ్చినా మైనారిటీలంతా మన వెంటే ఉండేలా, మీరంతా కృషి చేయాలి. చొరవ చూపాలి. ఇంకా వైయస్సార్‌సీపీ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించిన విషయాన్ని ముస్లింలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్న శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ ఎప్పుడూ ముస్లింల సంక్షేమం కోరుకుంటుందని స్పష్టం చేశారు.

# మనం ప్రతి క్షణం ఏదో ఒకటి అవుతున్నాం.. కానీ మనల్ని అలా ఎవరు తయారు చేస్తున్నారు?

### నాలుగు కుండలు.. పెన్ పవర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి..






**కడప పెన్ పవర్ జూన్ 30 :** చాలా కాలం క్రితం ఒక ఊరిలో ఒక కుమ్మరి ఉండేవాడు. అతను చాలా చక్కని, అందమైన కుండలు తయారు చేసేవాడు. అది చలికాలం. ఒకసారి అతను నాలుగు కుండలు చేశాడు. ఆ కుండలు చాలా అందంగా, పెద్దగా ఉన్నాయి. మొదటి కుండ ఇలా అంది, "నేను చాలా పెద్ద, అందమైన ఒక విగ్రహం అవ్వాలని కోరుకున్నాను, ఆ విధంగా నేను ఒక ధన వంతుడి ఇంటిని అలంకరించాలనుకున్నాను. అందరూ నన్ను చూస్తూ ఉంటే, నేను గర్వపడాలనుకున్నాను. కానీ చూడు! ఇప్పుడు నేను, ఈ రోజుల్లో ఎవరూ పట్టించుకోని కేవలం ఒక కుండను మాత్రమే." అప్పుడు రెండవ కుండ తన సమస్యను పంచుకుంటూ, "నాకు కూడా అదృష్టం ఏమి కలుగలేదు, నేను ప్రతిరోజూ ప్రజల ఇళ్లలో వెలుగుతూ ఉంటూ, ప్రతిచోటా వెలుగులు నింపే దీపం కావాలనుకున్నాను. అయితే చూడు! ఏమి అదృష్టం, ఇప్పుడు కేవలం కుండగా మిగిలిపోయాను." మూడో కుండ కూడా ఆపుకోలేక తన సమస్యను చెప్పుకోవడం మొదలుపెట్టి, ఇలా అంది, "నా అదృష్టం కూడా బాలేదు, నాకు ధనం అంటే చాలా ఇష్టం, అందుకే నేను డబ్బు దాచుకునే పిగ్గీ బ్యాంకును కావాలనుకున్నాను, నేను పిగ్గీ బ్యాంకు అయితే, ప్రజలు నన్ను సంతోషంగా తీసుకువెళ తారు, ఎల్లప్పుడూ డబ్బుతో నింపి ఉంచుతారు. కానీ, నా అదృష్టాన్ని చూడు, నేను ఒక కుండను మాత్రమే అవ్వగలిగాను." తమ తమ బాధలు చెప్పిన తర్వాత, మూడు కుండలు ఆ నాలుగో కుండ వైపు చూశారు. నాలుగో కుండ ముగ్గురినీ చూస్తూ నవ్వుతోంది. నాల్గవ కుండ యొక్క ఈ ప్రవర్తన నచ్చక మూడు కుండలు వెటకారంగా, "ఏంటి! కుండ అవడం నీకేమీ ఇబ్బందిగా లేదా.. మూడు నెలలు గడిచినా ఎవరూ కొనేవాడు దొరకడం లేదు కదా అని ఆనందంగా ఉందా?. ." అని అడిగాయి. దానికి నాల్గవ కుండ నవ్వి, "మీ ముగ్గురు ఏమనుకుంటున్నారు, నేను విచారంగా లేననుకుంటు న్నారా? నేనూ ఒక బొమ్మ కావాలని అనుకున్నాను. పిల్లలు నాతో ఆడుకుంటూ, చాలా సంతోషంగా ఉంటారు. వారి మధురమైన నవ్వు, ఆనందం చూసి, నేను కూడా సంతోషంగా ఉండేదాన్ని. కానీ ఫర్వాలేదు. మనం ఒక లక్ష్యంలో విఫలమైతేనేమి, ప్రపంచంలో అవకాశాలకు కొరత ఉండదు! ఒకటి పోతే భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయి. ఓర్పుగా, వేచి ఉండండి", అంది. మిగిలిన మూడు కుండలు కూడా నాల్గవ కుండ భావోద్వేగాన్ని అర్థం చేసుకుని, ఏకీభవించి, అవి కూడా ఆనందించాయి. ఒక నెల గడిచిపోయింది, వేసవికాలం ప్రారంభమైంది. ఇప్పుడు ప్రజలకు చల్లటి నీటి అవసరం ఏర్పడింది. అందరూ కుండలు కొనడం ప్రారంభించారు. ఆ నాలుగు కుండలు పెద్దగా, అందంగా ఉన్నాయి. వాటిని చూడగానే జనం అధిక ధర ఇచ్చి కొనుగోలు చేశారు. నేడు ఆ కుండలు వందలాది మందికి దాహార్తిని తీరుస్తూ తిరిగి ఆనందాన్ని, అందరి దీవెనలను పొందుతున్నాయి. స్నేహితులారా, జీవితంలో చాలా సార్లు మనం ఎలా ఉండాలనుకుంటున్నామో అలా ఉండలేం, అప్పుడు తరచుగా మన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి, మనల్ని మనం పూర్తిగా ఓడిపోయిన వారిగా భావిస్తాం. కానీ మనం అనుకున్నదానికంటే మనల్ని ఇంకా బాగా తీర్చిదిద్దే వ్యక్తి ఉన్నందువలన మన మనస్సు యొక్క ఆ కోరిక నెరవేరదు అనేది నిజం! కావలసినది మీ అస్తిత్వంపై అచంచలమైన విశ్వాసం, ఓర్పు మాత్రమే! ప్రతీ రోజును ఒక అవకాశంగా తీసుకోండి. మీ జీవితంలోని ప్రతి అంశంలో రాణించాలని ఆకాంక్షించండి.??

దాజీజి
హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం కడప
అనువాదబృందం ఆంధ్రప్రదేశ్

### వైభవంగా సాక్షాత్కార వైభవోత్సవాలు ప్రారంభం









## శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద పనిచేస్తున్న కార్మికులకు జీతాలు, పి.ఎఫ్ చెల్లింపుల కొరకు నిధుల విడుదల

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 30 :** అనంతపురము జిల్లాలోని శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద పనిచేస్తున్న కార్మికులకు జీతాలు, పి.ఎఫ్ చెల్లింపుల కొరకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కల్యాణ దుర్గం, రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకానికి సంబంధించి రూ.374.46 లక్షలు మరియు మడకశిర నియోజకవర్గంనకు రూ.250 లక్షలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు కళ్యాణదుర్గం, రాయదుర్గం మడకశిర కార్మికులకు సంబంధించి 2024-25 సంవత్సరమునకు సంబంధించి పూర్తి స్థాయిలో చెల్లింపులు జరిగినవనీ, గతంలో ఆగివున్న 5 నెలల పి.యఫ్ బకాయిలు కూడా చెల్లించడం జరిగినదని, మిగిలివున్న బకాయిలు కూడా త్వరలో చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్మికులను దృష్టిలో ఉంచుకొని నిధులను విడుదల చేయడం జరుగుతున్నదని, మిగిలిన నిధులు కూడా త్వరలోనే విడుదల చేయడం జరుగుతుందన్నారు. కనుక ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని కార్మికులు ఇకనైనా సమ్మె మానుకొని స్కీమును పనిచేయించడంలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తిరుపతి నగరంలోని వివిధ ట్యాంకుల సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 30 :** తిరుపతి నగరంలోని పలు ట్యాంకులు(కుంటలు) సుందరీకరణ పనులను వేగవంతంగా పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు తిరుపతి నగరం లోని వివిధ ట్యాంకర్ల సుందరీకరణ పనుల పురోగతి పై జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి ,డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి వనరులను అభివృద్ధి చేయడానికి ట్యాంకుల పునరుద్ధరించడం కోసం సుందరీకరణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా దామినేడు, పేరూరు ,ఆవిలాల రామక్క చెరువు, తూకివాక వెంకటాపురం, వెలమండ్యం వినాయక సాగర్, పాన్ చెరువు, గొల్లవాని గుంట, కోరమేనుగుంట చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా స్మార్ట్ సిటీ లో భాగంగా వినాయకా సాగర్, గొల్లవాణి గుంట ఇప్పటికే అభివృద్ధి చేశారని, మిగిలిన వాటి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొరమేను గుంట చెరువుకు సంబంధించిన వాకింగ్ ట్రాకర్స్, ప్లాంటేషన్ సంబంధించిన అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటప్రసాద్ , తుడ ఎస్ ఈ కృష్ణ రెడ్డి, ఈ ఈ రవీంద్రనాథ్, డిపిఓ సుశీలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## కడప గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో శక్తి యాప్ గురించి అవగాహన మరియు సద్వినియోగం... శక్తి బృందం..





**కడప పెన్ పవర్ జూన్ 30 :** కడప నగరం గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గాంధీ నగర్ మునిసిపల్ స్కూల్ విద్యార్థులు, సిబ్బంది కి 'శక్తి' యాప్ గురించి అవగాహన కల్పించిన 'శక్తి' బృందం 'శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుం దని శక్తి టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ పేర్కొన్నారు. శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి సోమవారం కడప నగరంలోని గాంధీ నగర్ మునిసిపల్ హైస్కూల్లో 'శక్తి' టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలు కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు.మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా ఎస్.ఐ శాంతమ్మ సూచించారు. కార్యక్రమంలో గాంధీ నగర్ మునిసిపల్ స్కూల్ హెడ్ మిస్ట్రెస్ నాగమణి, పి.ఇ.టి వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవండి

- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు ఉగ్ర



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 30 :** మేఘా ఇంజనీరింగ్ లిమిటెడ్ ఎండి పీవీ కృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అమరావతి గ్రౌండ్స్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రక్తదానం ద్వారా అనేకమందికి ప్రాణవాయువు లభిస్తుందని, ప్రతి ఒక్కరూ రక్తదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో 100 మంది పాల్గొనగా 90 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో మేఘా జనరల్ మేనేజర్ వెంకన్న, రమేష్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఇతర సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్&సెర్చ్ నిర్వహించిన ప్రకాశం పోలీసులు



**త్రిపురాంతకం పెన్ పవర్ జూన్ 30 :** ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐ.పి.యస్ ఆదేశాల మేరకు దర్శి డిఎస్పీ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో త్రిపురాంతకం సర్కిల్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలిసి సోమవారం ఉదయం కురిచేడు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిజ్ఞపూరి కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్&సెర్చ్‌లో పోలీస్ లు ఆయా ప్రాంతాలోని అనుమానిత వ్యక్తులు/పాత నేరస్తుల ఇళ్లల్లో, గ్రామా శివారులు, ముఖ్యమైన కూడళ్లు, పలు షాప్‌లలో డ్రోన్ కెమెరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో సరైన పత్రాలు లేని 29 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్&సెర్చ్ ఆపరేషన్‌కి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. వారి ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని కోరారు. ఈ కార్డన్&సెర్చ్‌లో త్రిపురాంతకం సీఐ అస్సన్, కురిచేడు ఎస్సై ఎం.శివ, దొనకొండ ఎస్సై త్యాగరాజు, త్రిపురాంతకం ఎస్సై శివ బసవరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమానికి ప్రభుత్వం అండ



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 30 :** చంద్రశేఖరపురం మండలంలోని దర్శి గుంటపేట పంచాయతీ పరిధిలోని బోడావులదిన్నె గ్రామంలో డీజీ పేట పశు వైద్యాధికారి డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో గొర్రెలు మరియు మేకలకు ముందస్తుగా నట్టల నివారణ తాపించడం జరిగింది ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథులు గా ప్రకాశం జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు తోడేటి గోపి, మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల టిడిపి సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు పోషకుల కోసం ప్రభుత్వము అన్ని విధాల సహకారం అందిస్తుందని, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలు గొర్రెలలో ముందస్తుగా నట్టల నివారణకు ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమాన్ని రైతులు పెంపకం దారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవాలకు ఔషధాలను పూర్తిగా ఉచితంగా అందిస్తారని, స్థానిక పశుసంవర్ధక శాఖ అధికారులను, సిబ్బందిని కలిసి జులై 10వ తేదీలోపు పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అనంతరం పశు వైద్య అధికారి డాక్టర్ మునీర్ పశు పోషకులకు నట్ట నివారణ కార్యక్రమంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గొర్రెల సంఘం సభ్యులు రాగసాని పుల్లయ్య, గ్రామంలోని పశు పోషకులు, గ్రామంలోని రైతులు, రైతు సేవ కేంద్రం పశు వైద్య సహాయకులు శివ నారాయణ, వినీత్, హనుమంతు, డిజి పేట సబార్డినేటర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



**ఉదయగిరి పెన్ పవర్, జూన్ 30 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సారథ్యంలో వింజమూరులోని శ్రీ నేతాజీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న జాబ్ మేళాకు సోమవారం విశేష స్పందన లభించింది. డిగ్రీ కళాశాలలోని మూడు ఫ్లోర్లు ఉండగా ఒక్కొక్క ఫ్లోర్ కు ఒక కూటమి నేతను ఇంచార్జి గా నియమించి ఒక్కొక్క హెచ్‌ఆర్ కు ఒక వాలంటీరు ను అందుబాటులో ఉంచి సుమారు 20 తరగతి గదులలో 20 కంపెనీలతో ఇంటర్వ్యూలను వేగవంతంగా నిర్వహిస్తున్నారు. ఇంటర్వ్యూలు అయిన వెంటనే అక్కడకు అక్కడే నియామక పత్రములు ఇస్తున్నారు. 1000 ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయి. డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్.కె అబ్దుల్ ఖయ్యూమ్, రీజినల్ ప్లేసెమెంట్ ఆఫీసర్ కిరణ్మయి, పర్యవేక్షణలో కంపెనీల హెచ్‌ఆర్ లు యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. కూటమి నాయకుల నేతృత్వంలో యువతీ యువకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చి విజయవంతంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. కళాశాల యాజమాన్యం సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. కళాశాల కరస్పాండెంట్ కె.వి రత్నం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గురజాల రామ్ గోపాల్ అన్ని వసతులు సమకూర్చడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు.

# వాసవి అమ్మవారికి ఒడి బియ్యం



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30 :** గిద్దలూరు పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి, శ్రీ పాతలనాగేశ్వర స్వామి దేవేరి పార్వతి దేవికి వాసవి మహిళా మండలి మహిళలు సోమవారం నాడు ఒడిబియ్యం సమర్పించారు. సాధారణంగా వివాహమైన స్త్రీమూర్తులకు ఒడిబియ్యం, ఆశాడపట్టి సమర్పించడం మన సంస్కృతి, సంప్రదాయం, కొన్ని ప్రాంతాల్లో ఆషాఢమాసంలో నవ మాతృ మూర్తులకు ఆశాడపట్టి సమర్పించి మొక్కులు చెల్లిచుకుంటారు, మరికొన్ని ప్రాంతాల్లో బోనాలను సమర్పిస్తారు. ఆషాఢమాసంలో అమ్మవార్లకు పసుపు, కుంకుమ రవికెలు, బియ్యం బెల్లం ఒడిబియ్యలో సమర్పిస్తారు.

ఇట్లా సమర్పిం చడం వలన అమ్మవార్ల ఆశీస్సులు అంద జేసి ముత్తైదువులు కలకాలం సుఖ సౌఖ్యాలతో జీవిస్తామనే నమ్మిక ప్రఘాడంగా ఉంది. ఆశాడంలో 9మంది అమ్మవార్లకు వాసవి మహిళామండలి మహిళలు ఒడిబియ్యం సమర్పిస్తున్నారు. అమ్మవార్లకు బియ్యం పసుపు, కుంకుమ, కొత్త బట్టలు, పూలు, పండ్లు సమర్పిస్తారు. ఈకార్యక్రమం ప్రేమ, ఆప్యాయతలు తెలియజేసే ఒక విధానం ,స్త్రీల పట్లమనమిచ్చే గౌరవంగా భావించవచ్చు.వివాహం తరువాత స్త్రీ పుట్టింటికి దూరంగా కొత్త జీవితాన్ని ప్రారంభించడంతో ఆమె పట్ల తల్లిదండ్రులు సోదరులు చూపించే పేమ ఆప్యాయత ఒడిబియ్యం మహాలక్ష్మి రూపం అయితే ఇక్కడ అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించడమంటే అమ్మవార్ల దివ్యాస్సీసులు పొందంకోసం అని భావించాలి.

## మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులను నియమించాలి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 30 :** కనిగిరి ఏపీ మోడల్ స్కూల్‌కు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతూ కనిగిరి ఆర్డీవోకి మోడల్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీ విన్నవించింది. సోమవారం గ్రీవెన్స్‌లో అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పందిటి మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో ఆరో తరగతి నుంచి 8వ తరగతి వరకు 300 మంది విద్యార్థులు చదువుతున్నారని, ముగ్గురు ఉపాధ్యాయులు లేని కారణంగా తరగతులు సరిగా జరగట్లేదని అందుకు తగిన ఉపాధ్యాయులను టీజీటీ తెలుగు, టీజీటీ ఇంగ్లీష్, టీజీటీ సోషల్ ను మోడల్ స్కూల్కు కేటాయించాలని కోరారు. గత నెలలో బదిలీల కారణంగా ఎక్కడ పని చేస్తున్నా ఉపాధ్యాయులు వేరే ప్రాంతానికి వెళ్లిపోవడంతో కనిగిరి మోడల్ స్కూల్‌కు రావలసిన ఉపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులు ఆయా సబ్జెక్టులపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక వెంటనే కనిగిరి మోడల్ స్కూల్‌కి ఉపాధ్యాయులు నియమించి విద్యార్థులకు విద్యాపరంగా ఇక్కట్లు కలగకుండా చూడగలరని కోరారు. కార్యక్రమంలో బోస్, సత్యం, సమద్, మహేష్ పాల్గొన్నారు.

## సేవలు అభినందనీయం అపూర్వమైనవి : జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్







**తిరుపతి, పెన్ పవర్ జూన్ 30 :** రెవెన్యూ శాఖకు చెందిన ముగ్గురు తహశీల్దార్ లు బీమా రామకృష్ణ శివ ప్రసాద్ తాసిల్దార్ ఎలక్షన్ సెక్షన్ కలెక్టరేట్, నిత్యానంద బాబు డీఎస్‌ఓ ఆఫీస్, కలెక్టరేట్ వెంకటరమణ (ఆర్‌సిపురం) సేవలు ఎనలేనివని, వారికి విధులు పట్ల ఉన్న అంకిత భావంతో పని చేశారని వారి సేవలను జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, పలువురు కొనియాడారు. సోమవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు ముగ్గురు తహశీల్దార్ పదవీ విరమణ వీడ్కోలు సభ నిర్వహించగా జిల్లా కలెక్టర్, జెసి శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, డిఆర్‌ఓ నరసింహులు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు కలెక్టరేట్ సిబ్బంది హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పదవి విరమణ చేస్తున్న ఈ ముగ్గురు సీనియర్ తాసిల్దారులు డిపార్ట్మెంట్ కు అందించిన సేవలు అభినందనీయమని తెలిపారు. ముగ్గురు తాసిల్దార్లు వారికి విధుల పట్ల ఉన్న అంకిత భావం గలవారని గొప్ప సేవలు చేశారని అన్నారు. వారి సేవలను కొనియాడుతూ రిక్రూట్మెంట్ నుండి అంచలంచెలుగా ఎదిగి ఈరోజు తాసిల్దారులుగా పదవి విరమణ పొందుతున్నారని, పదవి విరమణ తర్వాత వారి వారి శేష జీవితం చాలా ప్రశాంతంగా ఆయు ఆరోగ్యాలతో వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..ముగ్గురు తాసిల్దారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారని, వారి సేవలు రెవెన్యూ శాఖకు ఎంతగానో విలువైనవి అని తెలిపారు. రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, వారి శ్రేయోభిలాషులు పలువురు మాట్లాడుతూ వారి శేష జీవితం ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు.







## పదవీ విరమణ చేసినవారి సేవలు చిరస్మరణీయం

### కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్



**కడప పెన్ పవర్ జూన్ 30 :** సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జూన్ నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది ని జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. విధి నిర్వహణలో అప్పటి కఠిన పరిస్థితుల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం సాధారణ విషయం కాదని, నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్.పి గారు భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి శ్రీ బి.రమణయ్య, ఆర్.ఐ లు శ్రీశైల రెడ్డి, శివరాముడు, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐ.ఎ.ఎస్ సాధించిన ఎర్రగుంట్ల ఎ.ఎస్.ఐ కొండారెడ్డి తనయుడు.. స్ఫూర్తిదాయకం అని అభినందించిన జిల్లా ఎస్పీ

ఎర్రగుంట్ల ఎ.ఎస్.ఐగా పదవీ విరమణ పొందుతున్న కొండారెడ్డి తనయుడు కేరళ క్యాడర్ ఐ.ఎ.ఎస్ అధికారి గా ఎంపికై ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో డెప్యూటేషన్ పై విధులు నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ సిబ్బంది తమ పిల్లల భవిష్యత్తు పై ప్రత్యేక దృష్టి కేంద్రికరించి వారు ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. తండ్రి పదవీ విరమణ కార్యక్రమానికి విచ్చేసిన డా. ఎన్. తేజ్ లోహిత్ రెడ్డి ని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

పదవీ విరమణ సన్మానం పొందిన సిబ్బంది వివరాలు :

పి.నారాయణ, ఎస్.ఐ, సి.సి.ఎస్, కడప
ఎం.అరుణాచలం, కడప ట్రాఫిక్ పి.ఎస్
కె.మరియన్న, ఎస్.ఐ, డి.టి.సి కడప
టి.తులసిరామ్, సూపరింటెండెంట్, డి.పి.ఓ, కడప.
ఎం.శ్రీనివాసులు, ప్రొద్దుటూరు-2 టౌన్ పి.ఎస్ఎన్. కొండారెడ్డి, ఎర్రగుంట్ల పి.ఎస్
జాఫర్ హుస్సేన్, ప్రొద్దుటూరు రూరల్ పి.ఎస్
ఎం.కె రెడ్డి,ప్రొద్దుటూరు ట్రాఫిక్ పి.ఎస్


## పండుగకు షర్మిలను ఆహ్వానించిన సైదా



**పొదిలి, పెన్ పవర్, జూన్ 30 :** పీర్ల పండుగకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆహ్వానించారు మార్కాపురం నియోజకవర్గంలోని తుమ్మలచెరువు గ్రామంలో మతసామరస్యానికి ప్రతీకగా జరిగే పీర్ల పండుగ అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ పండుగను పునస్కరించుకొని సైదా విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్లో షర్మిలారెడ్డిని సోమవారం కలుసుకొని మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు అలాగే తుమ్మలచెరువు గ్రామంలో జరిగే పీర్ల పండగ ప్రాముఖ్యతను సైదా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డికి వివరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కైపు కృష్ణారెడ్డి, తరులు పాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ వలి తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట టౌన్ సిఐ రమేష్ బాబుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయించండి

- జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కు బాధితురాలు శిరీష బాయి ఫిర్యాదు
- సిఐ రమేష్ బాబుకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని హామీ
- సంతోషం వ్యక్తం చేసిన బాధితురాలు శిరీష భాయి



పల్నాడు జిల్లా పెన్ పవర్ జూన్ 30 : ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా చిలకలూరిపేట సీఐ రమేష్ బాబు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి ఉద్యోగం నుండి అతన్ని సస్పెండ్ చేయాలని లంబాడియా అసోసియేషన్ రాష్ట్ర మహిళా నేత, సామాజిక కార్యకర్త శిరీష బాయ్ తెలిపారు. ఈ మేరకు తనకు జరిగిన అన్యాయంపై సోమవారంజాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ను బాధితురాలు శిరీష బాయి కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శిరీష భాయ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా చిలకలూరిపేట సూపర్ మార్కెట్ విశాల్ మాట్‌లో పనిచేస్తున్న మైనర్ బాలిక స్వాతి బాయి పై ఒక వ్యక్తి దాడి చేసి అసభ్యకరంగా ప్రవర్తించారు. ఆమె తిరిగి ప్రశ్నించగా స్వాతిభాయిని కొట్టడం జరిగింది. మల్లి వెంటనే స్వాతి బాయి మీద దాడి చేసిన వ్యక్తి పోలీస్ వారిని పిలిపించి మహిళా పోలీస్ సహాయం తీసుకోకుండా కొంతమంది కానిస్టేబుల్స్ వచ్చి తనను వెంటనే స్టేషన్ కి తీసుకొని వెళ్ళి వారి మాటల ద్వారా తనని హింసించి ఆ పై సీఐ రమేష్‌కి చెప్పి తనపై తప్పుడు కేసు ఫైల్ చేశారు పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి అక్కడున్న సీఐ అక్కడ కొంతమంది మగ వ్యక్తులతో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ లోనే కింద కూర్చోబెట్టి బూతులు తిట్టారు ఆమెపై కేసు కూడా నమోదు చేశారు, అప్పుడు నేను సిఐ రమేష్ నీకు దిక్కు ఉన్న చోట వెళ్ళి చెప్పుకో అనగా స్వాతి బాయి 15 వ తారికునా ఉదయం 7.30 గంటల సమయం లో మా ఇంటికి వచ్చారు నేను వస్తాను ఏం పరవాలేదు అని ధైర్యం చెప్పి పంపించాను అదే రోజు మాధ్యమం 1.15 నిమిషాలకు నేను స్టేషన్ కి వెళ్ళటం జరిగింది తను ఏం తప్పు చేసింది ఎందుకు తనని ఇభంది పెడుతున్నారు పాపం చిన్న పిల్ల తెలిసి తెలియక ఏదైనా చెప్పి ఉంటుంది సార్ తను ఒక మైనర్ బాలిక వదిలేయండి సార్ అని కోరగా ఆపై వెంటనే సిఐ రమేష్ నన్ను ఎందుకు వచ్చావే పదే పదే రాటానికి ని అత్త వారి ఇల్లు అనుకుంటున్నావా ముందు ఈ లంబాడి ముండాని ఎక్కువ చేస్తుంది దీన్ని లోపలకి కూర్చోబెట్టండి అని చెప్పి నన్ను మూడు గంటల సేపు నా ఫోన్ లాక్కొని స్టేషన్ లో నిర్బంధించారు ఆ పై నన్ను తన రూమ్ లోకి పిలిపించి తన స్టాఫ్ అందరిని పిలిచి దీనిని వాళ్ళ కాలనీకి వెళ్లి బహిరంగ సభ పెట్టి వాళ్ళ ఇంటి పక్కన వాళ్ళ చేత సంతకాలు పెట్టించి బ్రోకర్ కేసులో బుక్ చేస్తా అని బెదిరించారు నేను చేసే సినిమా యాక్టింగ్ వృత్తి పట్ల అసభ్యంగా మాట్లాడారు సినిమా వాళ్ళు చేసే పని మాకు తెలుసు ఇంకొకసారి స్టేషన్కు వస్తే జుట్టు పట్టుకొని చెప్పుతో కొడతా అని బెదిరించారు ఇంకా ఏమైనా వివరాలుకు చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉన్న సీసీ ఫొటేజ్ ద్వారా సేకరించి విచారణ జరిపించి నాకు తగు న్యాయం చేయగలరు దయచేసి చిలకలూరిపేట సీఐ రమేష్ పై ఎస్సీ ఎస్టి కేసు నమోదు చేసి తగు విచారణ నిమిత్తం సస్పెండ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ కి కోరాను అని శిరీష భాయి చెప్పడం జరిగింది. తక్షణమే నోటీసులు జారీ చేస్తామని జాతీయ ఎస్సీ కమిషన్ నెంబర్ హుస్సేన్ నాయక్ చెప్పారని శిరీష బాయ్ తెలిపారు.

## ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలి : సిఐటియు




**మార్కాపురం రూరల్ పేన్ పవర్ జూన్ 30 :** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం నెలసరి వేతనాలు పెంచాలని మార్కాపురం సిఐటియు నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ కార్మికులు మోకాల మీద కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పురపాలక సంఘాన్ని నమ్ముకుని ఇంజనీరింగ్ కార్మికులు చాలీచాలని వేతనాలను తీసుకుంటూ ప్రజలకు సేవలను అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారిన మున్సిపాలిటీలలో పనిచేసే ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలు మారడం లేదని అన్నారు. వారి వేతనాలు కూడా పెరగడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అనేక సంవత్సరాలుగా తమ వేతనాలు పెరుగుతాయని ఆశతో ఎదురుచూస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.